క్లుప్తంగా

రోడ్డు విస్తరణ పనులను ప్రారంభిస్తాం



ధర్పల్లి: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి ఒక కిలోమీటర్ మేర సెంట్రల్ లైటింగ్, రోడ్డు వెడల్పు పనులకు ప్రభుత్వం రూ.6.5 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీంతో రోడ్డు విస్తరణ పనులను ఆదివారం ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజినీర్ మోహన్, అధికారులు పరిశీలించారు. పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఆర్అండ్‌బీ అధికారులు సురేష్, సుదీర్, మనోహర్, సర్పంచ్ ఆర్మూర్ బాలరాజ్, వీడీసీ సభ్యులు ఉన్నారు.

స్వరాజ్య సాధన కోసం కృషి చేయాలి



జక్రాన్‌పల్లి: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు స్వరాజ్యాన్ని స్థాపించుకోవడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ స్పష్టం చేశారు. మండలంలోని పడకల్‌లో ఆదివారం డీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల పాదయాత్ర ఏడాది పూర్తయిన సందర్భంగా శిలాఫలకానికి రంగులు వేసి తమ లక్ష్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీల రాజ్యాధికారానికి అందరు కలిసి కట్టుగా ఉద్యమించాలన్నారు. డీఎస్పీ ప్రచార కమిటీ అధ్యక్షుడు రవి, డీఎస్పీ ప్రతినిధులు రవి, ప్రసాద్, మనోజ్, సురేష్, మేకల అశోక్ పాల్గొన్నారు.

టీచర్ పోస్టులను భర్తీ చేయాలి



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. నగరంలో ఆదివారం సంఘ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..టీచర్లకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, స్కావెంజర్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు రాములు, ప్రవీణ్, సంధ్యారాణి, స్వర్ణసమత, కృష్ణరెడ్డి, రవి పాల్గొన్నారు.

బ్రహ్మగర్జనకు తరలిన బ్రాహ్మణులు



డిచ్‌పల్లి: హైదరాబాద్‌లో జరుగబోయే బ్రహ్మగర్జన బహిరంగ సభకు ఆదివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని బ్రాహ్మణ సంఘాల సభ్యులు తరలివెళ్లారు. సంఘ అధ్యక్షులు ప్రదీప్‌దేశ్‌పాండే, రామదూత గోపినాథ ఆచారి, ప్రవీణ్ దేశ్‌పాండడే, అంబాదాస్‌రావు, ప్రసాద్‌రావు, కేదార్‌నాథ్, రామ్‌శ్యామ్, సాయి సంపత్, లక్ష్మణ్‌రాజు, వడియాల్ రవికుమార్, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

డిచ్‌పల్లి: నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మండలంలోని పలు గ్రామాల బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 5,854 మంది బాధితులకు రూ.20కోట్ల 35 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. డిచ్‌పల్లి జెడ్పీటీసీ దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సాయిలు, కృష్ణ, ఒడ్డెం నర్సయ్య, యూసుఫ్ పాల్గొన్నారు.

'చలో ఇందిరాపార్కు'ను విజయవంతం చేయాలి

రెంజల్(బోధన్): రాష్ట్ర పెన్షనర్ల జేఏసీ ఈ నెల 12న తలపెట్టిన చలో ఇందిరాపార్కు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ అధికారుల సంఘం ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు(రిటైర్డు ఎస్సై) సుదర్శన్‌రాజ్ కోరారు. ప్రభుత్వ వైఖరితో విసిగిపోయిన పెన్షనర్లు కొలిశెట్టి లక్ష్మయ్య నాయకత్వంతో మహాధర్నాను నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ వస్తే మా బతుకులు బంగారమైతాయని ఎంతో సంబురపడ్డ భ్రమలు బట్టబయలయ్యాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ధర్నాలు, పికెటింగ్‌లు ఉండవని చెప్పి చివరకు ధర్నాచౌక్‌ను ఎత్తేసారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, డీఆర్‌లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీ సిఫార్సులన్ని అమలు చేయాలని, గతంలో సీఎం కేసీఆర్ పెన్షనర్లకు ఇచ్చిన హామీని నిలుపుకోవాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు పూజలు

ఖలీల్‌వాడి/సుభాష్‌నగర్/సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్: నగరంలో ఆదివారం ఊర పండుగను వివిధ కుల సంఘాలు, సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ, కార్పొరేటర్లు, నాయకులు ఖిల్లా ప్రాంతంలో గద్దెల వద్ద అమ్మవార్లకు మొక్కలు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో కులాలకతీతంగా జరుపుకునే ఊర పండుగ ప్రశాంతంగా కొనసాగాలని పేర్కొన్నారు. అలాగే దేవతామూర్తులను కాంగ్రెస్ నాయకులు, టీడీపీ నేతలు సహా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు అమ్మవార్లను దర్శించి, పూజలు నిర్వహించారు.



ఖిల్లా వద్ద గ్రామదేవతలకు పూజలు చేస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ







కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, అర్బన్ ఇన్‌చార్జి తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర మహిళ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆకుల లలిత





మాజీ మేయర్ ధర్మపురి సంజయ్.. ఖిల్లా వద్ద టీడీపీ నేత దేగాం యాదగౌడ్, నాయకులు..



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా



గాజుల్‌పేటలో యువకుల సందడి



గ్రామదేవతలను తీసుకువెళ్తున్న భక్తులు

ఘనంగా బోనాల పండుగ



ధర్మారం(బి) గ్రామంలో పోచమ్మ ఆలయానికి ఊరేగింపుగా వెళుతున్న భక్తులు

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో ఆదివారం గ్రామస్తులు పోచమ్మ (పోలేరమ్మ) బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా గ్రామంలోని మహాలక్ష్మి ఆలయం నుంచి పోచమ్మ ఆలయం వరకు మహిళలు బోనాలను డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తరలి వచ్చారు. అనంతరం అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిజామాబాద్ రూరల్ మండలంలో..

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం కాలూర్ గ్రామంలో ఆదివారం గ్రామస్తులు బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మహిళలు బోనాలను ఊరేగింపుగా గ్రామ దేవతల ఆలయాలకు తీసుకువచ్చారు. అనంతరం అమ్మవార్లకు నైవేధ్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు.





అమ్మవారికి బోనాలను సమర్పిస్తున్న భక్తులు

మనకంటే ఆంధ్రలోనే మెరుగైన విద్య

నిజామాబాద్‌అర్బన్: మన రాష్ట్రం కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెరుగైన విద్య అందుబాటులో ఉందని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్ అన్నారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఆదివారం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగ విషయంలో కేంద్రం ఈసంవత్సరం ఆరు ప్రామాణికల ఆధారంగ సర్వే చేపట్టిందన్నారు. సర్వేలో మన రాష్ట్రం 31వ స్థానంలో నిలువగా, ఆంధ్రప్రదేశ్ 16వ స్థానంలో నిలిచిందన్నారు. మన రాష్ట్రంలో పాఠశాల, కళాశాల, యూనివర్సిటీ స్థాయిలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలో వారు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందూర్ విభాగ్ ప్రముఖ్ నరేష్ మాట్లాడుతూ.. విద్యారంగం సమస్యలపై ఏబీవీపీ నిరంతరంగా పోరాడుతూ, ఉద్యమాలు చేపట్టిందన్నారు. సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

డ్యాన్స్ అసోసియేషన్..



నిజామాబాద్‌నాగారం: నగరంలోని వినాయక్‌నగర్‌లోగల ఆర్‌కె డ్యాన్స్ స్టూడియోలో ఆదివారం జిల్లా డ్యాన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అసోసియేషన్ సభ్యులు ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా క్లాసికల్ డ్యాన్స్ మాస్టర్ దేవులపల్లి ప్రశాంత్, వెస్ట్రన్ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ డాన్స్ రాజు, అధ్యక్షుడిగా ఆనంద్, కార్యదర్శి సాయిలవోలా, కోశాధికారిగా నవనీత, ఉపాధ్యక్షులు ఆదిత్య, సతీష్, ప్రధాన కార్యదర్శి సోను, సభ్యులు సిద్దు, బాబ్జిలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పోడు భూముల పట్టాలు ఇప్పించండి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప తండా గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇప్పించాలని సర్పంచ్ ఇందూరి సిద్ధార్థ, ఉప సర్పంచ్ జగదీష్ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు ఆదివారం తండావాసులతో కలిసి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా తండావాసులు మాట్లాడుతూ.. 50 ఏళ్లుగా రాజులగుట్ట అటవీ భూమిని సాగు చేసుకుని జీవనోపాధిని పొందుతున్నామని తెలిపారు. కానీ కొన్నేళ్లుగా అటవీ అధికారులు గిరిజనులపై కేసులు పెడతామనడంతో సాగు చేయడంలేదని ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో చాలామంది గిరిజన రైతులు అడ్డా కూలీలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ భూములను సాగు చేసుకోవడానికి వీలు కల్పించి, పోడు పట్టాలు ఇప్పించాలని కోరారు. 130 గిరిజన కుటుంబాలన్నీ తమ వెన్నంటే ఉంటామని, సేవాలాల్ మహారాజ్ సాక్షిగా ప్రమాణం చేసి చెప్తున్నామని తెలియజేశారు. వీలైనంత త్వరగా పోడు భూముల పట్టాలు ఇప్పించాలని వారు విన్నవించారు.



ఎమ్మెల్యే బాజిరెడ్డికి సమస్యను విన్నవిస్తున్న మంచిప్ప తండావాసులు

విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటం

తెయూ(డిచ్‌పల్లి): విద్యారంగ సమస్యలపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఎల్లవేళ్లలా ముందుండి పోరాటం చేస్తుందని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మనోజ్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ బచ్చనబోయిన శివ పేర్కొన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో ఆదివారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా క్యాంపస్ హెల్త్ సెంటర్‌లో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మనోజ్, శివ మాట్లాడుతూ.. ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో పురుడుపోసుకొని, దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందన్నారు. ఏబీవీపీ విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, వర్సిటీ వైస్ ప్రెసిడెంట్ సాయికృష్ణ, సాయికుమార్, నాగరాజు, రోహిత్, చందు, సంతోష్, నరేష్ పాల్గొన్నారు.



తెయూ క్యాంపస్‌లో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

గ్రామాల్లో వన భోజనాల సందడి





మనోహరాబాద్‌లో వన భోజనాలు చేస్తున్న ప్రజలు.. మైలారం గ్రామంలో..



నిజామాబాద్ రూరల్ మండలంలో..

నిజామాబాద్ సిటీ/సిరికొండ/జక్రాన్‌పల్లి: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఆదివారం వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో వన భోజనాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి అటవీ ప్రాంతాలు, పొలాల వద్దకు వెళ్లి వనభోజనాలు చేశారు.

అటెన్షన్ ప్లీజ్..

రహదారిపై నీటి గుంతతో ఇబ్బందులు



బస్టాండ్ ముందు ఉన్న నీటి గుంత

ఇందల్వాయిలోని బస్టాండ్ సమీపంలోగల రహదారిపై ఏర్పడ్డ గుంతలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గుంతల మీదుగా ప్రయాణించే క్రమంలో వాహనాలు నెమ్మదిగా వెళ్లడంతో మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఎదురవుతుంది. అలాగే సరైన డ్రెయినేజీలు లేకపోవడం, అధికారులు గుంతలను పూడ్చడంలో నిర్లక్ష్యంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.– ఇందల్వాయి

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి, తిర్మన్‌పల్లి

ఫోన్ నంబర్ : 63017 90609

అర్హులందరికీ పోడు పట్టాలు ఇస్తాం



కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇందల్వాయి: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన గిరిజనులతో పాటు గిరిజనేతరులకు పోడు పట్టాలు అందిస్తామని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇన్‌చార్జి డా. భూపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేఘ్యానాయక్ తండాలో ఆదివారం ఆయన పర్యటించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన గిరిజనులతో పాటు గిరిజనేతరులకు పోడు పట్టాలు అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు. బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, కర్పం మోహన్, బాబురావు, లారి గంగారెడ్డి, సోమ్లనాయక్, ఒడ్డె రాజు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్, మహమ్మద్‌నగర్‌కు చెందిన 200 మంది బీఆర్ఎస్, బీజేపీకి చెందిన కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భూపతిరెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. రూరల్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, సంతాజీ ఉషన్నా, రాజలింగం, మీరభాయ్, సంగం బాలు, ముస్తఫా, సాయిలు, గురుస్వామి, బొజ్జ రాజు, చిన్న అబ్బు నర్సారెడ్డిలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూపతిరెడ్డి

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,900	వెండి (కిలో)	74,500
22 క్యారెట్స్	55,950	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	130	గాజరుగడ్డ	30	60
బెండకాయ	35	70	పచ్చిమిర్చి	90	130
జీరకాయ	35	70	దోసకాయ	20	40
దొండకాయ	35	70	ఆలుగడ్డ	17	30
జిర్కినుకాయ	120	150	గోబిగడ్డ	15	30
కాకరకాయ	50	70	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	40	60
కొత్తిమీర	50	70	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	80	110
క్యాప్సికం	40	60			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: రంగబలి (తెలుగు) - 1.30; సర్కిల్ (తెలుగు) - 4.30; ఎస్‌పీవై (తెలుగు) - 7.30; ఓ సాథియ (తెలుగు) - 10.20
- స్క్రీన్-2: భాగ్‌సాలే (తెలుగు) - 10.30, 4.40 7.25, 10.30; ఇన్‌సైడ్స్ ది రెడ్ డీ-1.25
- స్క్రీన్-3: సామజవరగమన(తెలుగు) -10.35 , 1.20, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: సామజవరగమన (తెలుగు) - 12.10; రంగబలి (తెలుగు) - 3.10, 9.50; ఆదిపురుష్ (తెలుగు) 3డీ - 6.05
- స్క్రీన్-2: ఇన్‌సైడ్స్ (తెలుగు) - 11.20, 7.11; పీఎం (తెలుగు) - 1.50; ఇన్‌సైడ్స్ (ఇంగ్లీష్) - 4.55, 10.05; భాగ్ సాలే (తెలుగు) - 7.25
- స్క్రీన్-3: సర్కిల్ (తెలుగు) - 1.10; ఎస్‌పీవై (తెలుగు) - 4.00; సామజవరగమన (తెలుగు) - 7.10; ఓ సాథియ (తెలుగు) - 10.10
- స్క్రీన్-4: భాగ్‌సాలే (తెలుగు) - 1.05; లుబీ (తెలుగు) - 3.45; రుద్రాంగి (తెలుగు) - 6.30; సత్య ప్రేమ్ కథ (హిందీ) - 9.30

దేవి: ఎస్‌పీవై (తెలుగు) - 11.15, 2.15; రుద్రంగి - 6.15, 9.15

నటరాజ్: సామజవరగమన

లలితామహల్: రంగబలి

విజయ్: ఆది పురుష్ (తెలుగు)